# పెనం మీదినించి పొయ్యిలోకి

డులసీ, బావున్నావా! నేను గుర్తున్నానా? ఒకవూళ్లో పుట్టిపెరిగాము యెలిమెంటరీ స్కూల్లో చదివాము నిన్ను చూడగలిగాను, అన్నది పద్మిని ఉమ్మడిగా నీరువాడుకునే మంచి నీళ్ల బావి. దానిపేరు పూలబావి దానిచుట్టూ పూలచెట్లు విరియబూస్తై, పొగడ, పున్నాగ వాసనలు విరజిమ్ముతాయి బావి చుట్టూ పళ్లెంలాగా గచ్చుచేయించారు పురపాలక సంఘంవారు. బావి పెద్దదే నాల్గువేపులా కలవ బద్దలు వేయించారు. ఒక్కొక్క బద్దీమీద రెండేసి గిలకలు పెట్టించారు, చాదతాడూ తెచ్చుకోవాలి, ఆబావిలో అయిదు నీటి వూటలున్నాయి.

తులసి తలెత్తి చూసింది.

చాలాతీసేశావు పద్మినీ! బొద్దుగావుండి యెముకలు కనవడేవిశావు బుగ్గలు గుండ్రగావుండి మొహంగూడా చందమామలాగా వుండేది బుగ్గలబూరి అనే వాడు మాఅన్న మొహం వలకలు దేరిందే.

బడిచాలా దూరం జీతం లేదని ఆబళ్లో చదవమన్నది మా అమ్మ నడిచి వెళ్లాలి పొద్దున్నే బయలు దేరి వెళ్లిసాయంకాలం యింటికివస్తా దొడ్లో బావి లేదు నీళ్లుమోసుకురావాలి, మీఅన్న బావున్నాడా? నన్ను గూడా స్వంతచెల్లెలాగా చూచి ముద్దు చేసేవాడు అటువంటి అన్న అరుదు.

మా అన్న దేవుడు పిలిస్తే వెళ్లాడు పద్మినీ లేడు.

అయ్యో! యెన్నాళ్లైంది? విచారంగా చూసింది.

యేం జబ్బు చేసింది చిన్నవారేనే.

నయంగాని జబ్బువచ్చింది తుంచుకుపోయింది,

నువ్వు బడికి వెళ్టం లేదూ?

లేదు. జీతం లేకపోయినా, గుడ్డలూ, పుస్తకాలు వ్రాత వరికరాలూ కావాలి, అంతకంటే ముఖ్యమైంది ట్రైము. అదీ లేదు. యెలాగో పెళ్లి చేయాలీ, అదీఖర్చే అని పేలవంగా నవ్వింది తులసి.

అప్పుడే పెళ్లీ?

అష్టవర్షాభవేత్ కన్యా అంటారు. బాల్యం వదిలిపోయింది సంబంధాలూ వస్తున్నాయి మావాళ్ళకు నచ్చగానే చేసేస్తారు. ఈలోపల మెటిక్కి తయారౌతూ వీలుంటే డింకీ కొడుతూవుంటా.

పద్మనినవ్వింది. వీలుంటే అంటావేం? పాసుకావా? తులసీనవ్వింది మరి పాస్తైతే ఇంటర్ చదవద్దూ పుస్తకాలు, గూడాలేకుండా యెట్లా ఇంటర్ చదవటండికి అయితే పాత పుస్తకాలుంటాయి అవేచదవచ్చు యెటువంటి సంబంధాలు వస్తున్నాయీ? నేను వినచ్చా అనడిగింది కుతూహలం కలిగింది.

యెటువంటివివస్తాయి? మొదటిభార్యకి సంతానం కలగలేదని రెండోదాని కట్టుకోవాలని వచ్చేవాడూ, మెదటి సంబంధానికి ఆడకూతుళ్లే తప్పితే మగకొడుకు గలగలేదని, దానికి విడాకులిచ్చేసి పిల్లల పెళ్లిళ్ళకి డబ్బు కేటాయించేసి, వగ నబుసుని చూడాలని మరో సంబంధం కోసం వెతికేవాడూ ఆడా మగా కలిగి తల్లి దివికేగిపోతేవారిని సాకేవారులేరని స్త్రీకై వెతికే వాడూ, యెందుకనో చేసుకున్న స్త్రీ దక్కకపోదుంటే నాలుగూ

అయిదూ ఆరోసారి గూడా వివాహవేడుకకై సంబరపడి వచ్చే వాడూ, భార్య పోతే, కొడుకులూ కోడళ్లూ అల్లుళ్లూ కూతుళ్లూ గౌరవంగా చూడటంలేదని, స్వంతమనిషి కోసం వెతుకుతూ వచ్చేవాడూ, సంపాయించిన డబ్బంతా యెటుపోతున్నదో తెలియక కావలామనిషికోసం వెతికేవాడూ అలా రకరకాలు,

నీఒప్పదలా, నీ కెలాటి వాడు కావాలీ అని అడగరూ?

అంత అవసరం వుండదు. గెంటీవ్వాడు కూడా లాభం చూసుకునే గెంటుతారు కూర అమ్మివా లాభసాటిగా వుంచాలి. మొగ్గుచూపినా నష్టంరారాదు. పద్మని తులసిని నెట్టిందినవ్వింధి

తాకపోకు కులంపోతుంది యెవరన్నా చూశారేమో అని నాలుగు వేపులాచూసింది,

బావి దగ్గరున్నావేం?

నీళ్లు తోడుకెళ్లానికి వచ్చా తనబడతంలేదూ. మాఅమ్మ నన్ను అక్కాబావా దగ్గరదింపి వూరికెళ్లింది. అక్కకూతురుకి చెలికత్తెలాగానూ, బావకు గేలిచేసెందుకు మరదలుగానూ పనికి వస్తాను. బావ చెల్లెలూ ఆమెకుటుంబం బావదగ్గరే వున్నారు. స్వంతఆస్తి అంతా కోల్పోయారు వాళ్లు, నిరాధారమైనారు. తల్లి వ్యధచూడలేక బావ చెల్లిని తెచ్చియింటో పెట్టుకున్నాడు అందుకని మాఅమ్మ, అంతపెద్దచెల్లెల్ని దాని పిల్లల్ని మొగుడినీ గూడా తెచ్చి పోషిస్తున్నాడు నిమొగుడు యింకా రెక్కలు రాని పక్షి, పెళ్లికుదిరేదాకా నీదగ్గరుండనీ, అని నాఅక్క యెదుట ధర్మపన్నవల్లేవేసి, మాఅక్కను ఒప్పించి నన్ను దింపివెళ్ళిపోయింది మాఅమ్మ మాఅక్కకూడా, తనభర్తవలెనే చెల్లెల్ని పోషిస్తున్నదన్నమాట.

నీళ్లు తోడటమెందుకూ?

ఇవాళ సర్కారు కోళాయి రాలేదు, దొడ్లో బావి పూడి పోయింది. పూడికతీయించాలి నీళ్లులేవు.

నేను గూడా తోడుతా సాయంపట్టనీ అని వచ్చింది.

"తాకరాదన్నాగా."

బాల్చీ తాకనులే నువే అందుకో తాడు బారలువేస్తా జరుగు. అంతా వెళ్లిపోయూరుగా

అలా యిద్దరూ నీరుతోడిబిందెలు నింపారు తులసియింట్లో అన్నిటి నిండా నింపివచ్చింది చివరికిద్దరూతాడూ బకెట్‌తో వచ్చేశారు.

అక్క కమల అన్నది. ఆఅమ్మాయిని అన్నం తిని వెళ్ల మను భోజనం పేశ్తింది.

వేరేమతం అక్కా పక్కనిది.

వరండాలో తింటుందిలే,

నీయిష్టం.

మళ్లా అక్క వుండమన్నదని పద్మని నాలుగురోజు లున్నది. తులసి దినచర్యచూస్తూ వీలున్న చోటల్లా సాయ పడింది అక్కకూతురు, సుగుణ, తులసియీాడుదే, కోరచూపుల చూసింది చాలాగారం చేసినట్లున్నారు తులసిని సూటిపోటీ మాట అంటుంది. దెప్పుతుంది. కసురుతుంది గేలిచేస్తుంది,

అక్క అత్తగారేవంట చేస్తుంది. ఆమేవడ్డన విస్తట్లో అన్నీవడ్డించి, తులపెమ్మా! తీసికెళ్ళి నీస్నేహితురాలికి పెట్టుకో

పాపం వీధిచిమ్మి ముగ్గేసి అంట్లాన్నీ తోమిబోర్లించింది. బియ్యం మేరింది. అనికేకవేసింది. గాజుగ్లాసుతో నీళ్ళుపెట్టివచ్చి, వడ్డించినవిస్తరి పట్టుకెళ్లి పద్మనికెదుటుగా పెట్టింది తులసి రాత్రిభోజనాలయేవ్పటికి పదైంది తరవాతవంటిల్లు సర్దిశుభ్రంచేసి వచ్చింది.

ఇంటిముందు ఆరుబయట చాపలు పరిచి పడుకన్నారిద్దరూ, చిన్ననాటి సంగతులు మెల్లిగా మాటాడు కున్నారు.

అంతగా గేలి చేస్తున్నా ఒక్కమాట యెదురుతిరిగిఅనవేం తులసీ! తక్కువతిన్నా, త్వరగాతిన్నా గూడా గేలిచేస్తున్నారు నన్నుగూడా మింగేవు అనటం వినబడింది దొడ్లో, మెట్లమీదున్నా అన్నది పద్మని.

బావేనా గేలిచేసిందీ? మరదల్ని గదూ అన్నం పడేస్తున్నాడు గదూ? తనకూతురు తనకూతురు గుడ్డలు పాతబడితే పారవేయక్కర్లేదు. నాకిచ్చేయచ్చు మానం కాపాడ తున్నాడు గదూ పద్మనీ, పసివారిదగ్గర్నించీ ఆరేళ్లపిల్లల్ని ఆడిస్తాను. వాళ్లేడిస్తే నాబుగ్గలుపిండి, నెత్తినకొట్టచ్చు అన్నీ లాభలే, మొహంమొత్తి పారిపోయునని ఆశిస్తాడు బావ.

వంటికి మించినపనీ, గౌరవంలేక పోవటం, మాటలు పడటం, కిరాణా తెచ్చి లెక్క చెప్పి చిల్లరిచ్చేయుట ఇది నాకు వద్దు, యిదినయించదూ అనరాదు, తినతిండిలేదుగా ని. యేది యిష్టమో చెప్పటానికి నోరెలావస్తున్నదీ, తల్లి తీసికెళ్ళి రుచిగా వండి వడ్డించచ్చుగా మింగమెతుకులేదుగానీ మీసాలకి సంపెగ నూనెరాయాలిట దీన్ని నేనెందుందుకు మేపాలీ? అని బావగారూ

నీకోసం వచ్చిన దాంతోనే ఆడుకో దాంతోనే లబుర్లు చెప్పుకో నాదగ్గరకొచ్చావె దుకూ: నీవు యెక్కాలు చెప్పేపద్ధతి బాగాలేదు అన్నీ తప్పులే చెపుతున్నది పప్పుజెప్పుదు వల్లెవేయ దని మాఅమ్మతో నామీద కొండేలు చెవుతున్నావు నీమాటలు నమ్మి ఆవిడ నాకు తొడపాశం పెడుతున్నది, యేం తప్పు చెపితే నేను ఉద్యోగం చేసే అవసరం లేదు మానాన్న నాకు పెళ్లి చేసాడు, నీకే చేసేందుకు తండ్రిలేడు అలా సూటీ పోటీలు డ్డలారేస్తే కింనబడితే తీయలేవానీ మట్టి అంటుకున్నదని విసుక్కోటటం యివన్నీ గమనిస్తే, కాలే పెనం మీదగెంతు తున్నట్టున్నది నీపరిస్థితి అని వినపడకుండా అన్నాదిపద్మిని

కులం నిలుపుకోటం అలాగే అన్నది తులసి. పన్నెం డైంది. మంచి నిద్రలోకి జారారిద్దరూ,

పద్మిని యేటికెదురీదుతూనే బియె బియిడి అనిపించుకుని హైస్కూల్లో సైన్సు టీచరుగా జాయినైంది, ఇంకాపరిష్కరిం చాల్సినవి వున్నాయి ఇల్లుదొరకటం కష్టమైతే, జీతం సరిపెట్టు కోటం మరో సమస్య అయింది. చాలా చిన్నభాగమే యెని మిది వందలు అద్దె వీధికొళాయినించి నీళ్లుతెచ్చుకోవాలి. గూడు లాగా వున్నయింట్లోకి పక్షులు చేరినై. ఆత్మీయులుగాక, పైకి రాగోరేవారూ, అతిథీ అభ్యాగతీ వస్తారు ఇంటామెరెచ్చి పోతుతుంది చిర్రెత్తినట్టు. ఇంతమందికని యివ్వలేదు నీకొక్క తైకే యిచ్చాను ఖాళీచేయి, అనిగొంతుచించుకుంటుంది, యెం తిల్లూ: నాలుగుగదులు నిప్పుపెట్టెలాగా వరండాకామన్.

చెప్పులరిగి పోయిన్నై. పాతవైనా ఆ పేతొడుక్కుని గొడుగు వేసుకుని, చేతిసంచీ వేలాడదీసి, ఫుల్‌వాయిల్ చీరా రవికా నీటుగా ధరించి అడ్డదోవన స్కూల్‌కి వెళ్తున్నది పద్మిని బస్‌స్టాపుకి నడవాలి దూరమే.

అటో అడ్డమొస్తే నిలబడింది. తొలగింది. చిన్నబిడ్డ బహుశా పదినెలలేమో ది సెమొల మొలకు తాడూ నల్లనిజుట్టూ పెద్దకళ్లూ వచ్చీరాని నడకతో వీధి గుమ్మం దాటాడు. తలుపు ఒకటి తీసివున్నది వెనక నించి తల్లి వచ్చియెత్తుకున్నది. పద్మిని చూసింది అదియెదురిల్లు.

తులసీ! యీపూళ్లావుంటున్నావా అన్నది బిగ్గరగా. ఆశ్చర్యంగా చూసింది.

అవును లోపలికిరా అన్నది తులసి.

బస్ పట్టుకోవాలి స్కూల్‌కి టైమైంది మళ్లావస్తా ఇల్లు చూశాగా. మళ్లాయెన్నాళ్టికి చూసుకున్నాము నీవుకంట పడగానే మీఅన్న గుర్తువస్తాడు స్వంతసోదరికి చూసినట్టుంటుంద్.

వీధిలోనేనా పొగడ్త లోపలికిరావా?

బందుపుల అబ్బాయా? అన్నది పద్మిని, తులసిమెడ బోసిగానే కంటబడింది. వచ్చతాడూ కుత్తి కంటూ లేవు మళ్లా వస్తా ఆదివారం నాడొస్తా బస్ పోతుంది. అని పరుగెత్తింది.

అన్నమాట నిలబెట్టుకు, ఆదివారంనాడు, తీరగ్గా అయిదున్నర గంటలకి వచ్చింది పద్మిని బిస్కెట్ ప్యాకెట్ బల్లమీదుంచింది.

కూచో పద్మినీ! పేముకుర్చీ తెచ్చి వేసింది తులసి లోపలికి వెళ్ళి బిస్కట్లు పకోడీలు టీ వున్న ట్రేతెచ్చి బల్లమీదుంచింది. యెత్తుతక్కువ కుర్చీ పీటతెచ్చి దానిమీద తను కూచున్నది.

యెండ తీవ్రత తగ్గింది పొద్దు టా తున్నది. చల్లబడింది వడమటి గాలి వీచినప్పుడల్లాకొంచెం చల్లని గాలి వీస్తున్నదిగాని గాలి స్తంభించంగానే వేడిగానే వున్నది,

జుట్టంతా వూడిపోయిందేం తులసీ! లావుపాటి నల్లని రెండుజడలు రెండువేపులావడుతూ అందమిచ్చేవి, పిల్లాడేడీ? యింట్లో యెవరూలేరేం,

గుడికెళ్లారు మావక్కింటామెకి పెళ్లయి పదేళ్లయిందిట పిల్లలుకలగలేదు పిల్లల్ని చూడంగానే ముద్దులాడుతూ మాలిమి చేసుకుంటుంది తనయింటికెత్తుకెళ్ళి, కాసేపు వుంచుకుని తినటానికేమైనా పెట్టి చిలకపలుకులు విని మళ్ళా తెచ్చిస్తుంది. గుడికెళ్లివస్తానని చెప్పి పిల్లాడికిచొక్కాతొడిగి తీసికెళ్ళింది నువ్వీవూళ్లో జాబ్ చేస్తున్నావా? ఇల్లెక్కడ యెవరున్నారు దగ్గర? వెడ్డింగ్‌రింగ్ మెరవటంలేదే? నచ్చినవాడు ప్రపోజ్ చేయలేదా? మీరూ కట్నం అచ్చుకోవాలా? మీపద్ధతులు వేరని విన్నానే వాజూగ్గావున్నావు కాని బాధ్యతలు నెత్తినబడినట్లు నుదురు చెపుతున్నది. టీ తీసుకో, అన్నాది తులసి.

కరెక్టుగా వూహించావు తులసి నాతమ్ముళ్లూ చెల్లె చదువులు పూర్తికావాలి. సంబంధం వస్తే అమ్మకునచ్చాలి. అందుకని వెడ్డింగ్ ఆగిపోతున్నది, డాడీ పోయారు. టీబికి చాలా

బర్చు అయింది. కాని నయంగాలేదూ, నీవేం చేస్తున్నావు? డిగ్రీ తెచ్చుకున్నావా? పద్మిని బిస్కట్లు పకోడీలూ తిని టీ తాగింది. గాలికి జుట్టు కదిలి మొహంమీద పడుతున్నది. కర్చిఫ్‌తో పెదిమ అద్దుకున్నది.

మెట్రిక్‌కి అప్పియరై నలభై శాతంతో పాస్ అనిపించుకునేప్పటి మరోపు పడేభావం వచ్చింది, పాసైనందుకేడిచాను,

ఫిక్షన్‌లాగా మాట్లాడుతావు. లైఫ్‌యెట్లావున్నదీ? మెర్థు: గెందా? నీవు మెతక వూరికినే అందరికీ వెరుస్తావు లొంగిపోతావు యెదురుతిరిగి అంటించవు ఒళ్లూ దాచుకోవు,

కిందటిసారి వచ్చినప్పుడే మన్నావో గుర్తుందా?

ఆ గుర్తుంది తులసీ కాలే పెనం మీద గంతలేస్తున్నట్లున్నావు అని నవ్వులాటకన్నావేమ్.

ఆ ఆ బాగా గుర్తున్నది నీకు ఇపుడు కాలే పెనం మీది నించి పొయ్యిలోకి పడ్డట్టున్నది.

అంటే? అని నోరుదెరిచింది పద్మిని

ఫిక్షన్ అనేవు మరి వివరాలు చెపితే వినలేవు నీది సూక్ష్మమైన మనసు ఆదివరకే నయం అక్కతో పేరంటం వెళ్లేవాళ్లూ ఇంటింటికి సాయపడేదాన్ని పాపం! పాపం! యింకా సంబంధం స్థిరపడలేదని జాలిపడేవారు. మా బావకు మరీ బరువుగా తోస్తే కోతతో బొల్చిపాడు నన్ను దాయాదులు జాలిపడి, తమ పుత్రికలకు చెలికత్తెగా పనికివస్తుందని తీసికెళ్ళి తిండి పెడుతూ, పాతబట్టలు కట్టుకోను యిచ్చేవారు. వుండివుండి మా అమ్మకు పౌరుషం పొడుచుకొచ్చి తన్నే పోషిస్తూ పనిచేస్తూ

ఖింటికి కావలావుంచేది తాను పూరికెళ్లేది అదీనామంచికే అను కున్నా! యింటి పనీ వంటపనీ, యిల్లుమానేజ్ చేయటం, పొదుపు పుద్యమం నడపటం, అప్పడాలూ, వడియాలూ, ఒరుగులూ, వూరగాయలూ పెట్టటం చేతనైంది, అని గర్వపడుతుండగా బాచులర్ మదరైన్నా. అని ఆపేసింది.

అయ్యో! తులసీ! మోసపోయినావా? వంచకుడా? పరాయా? ఇంట్లోయెవరూలేరూ? స్కాండల్ లేవలేదూ అల్లరి అగం? దావావేయకపోయినా? అని గబగబా ప్రశ్నలేస్తూ వుద్రేకపడింది వదిన

అదుగో అలా ఆవేశపడతావనే వివరాలు చెప్పతేదు, అన్నది విచారంగా.

ఆ పిల్లాడు నీ బిడ్డే? అన్నది కళ్లు పెద్దవి చేసి

ఆ అ నా పిల్లాడే.

డిగ్రీ వచ్చేదాకా జాగర్తగావుండ లేదూ పెద్దవాళ్లు వాడి పనిపట్టలేదూ? గమ్మునుండి జోరే.

చాలాతెలివిగ్గలవాడు మైదు చేశాడు అందర్నీ వూరించి, ఆశలుపెట్టి టోపీ పెట్లగలిగాడు జ్ఞాతే వాడి స్పెషాలిటీ మాటలతో మైదుచల్లి మతిపోగొట్టటమేనని తెలిసింది, పుట్లకొద్దీ అబద్దాలు పండించగలడు నామీద ప్రయోగించిన యింద్రజాలమంతా బాగా పని చేసింది ఈయిల్లు జాలికునిదే పెద్దజాబ్ పెద్దచదువు, తట్టలతో ఆర్జన, అరటిపండు ఒలిచి చేతబెట్టినట్లు చెప్పాడు,

తరతూ?

శాస్త్రీయంగా గుళ్లోదండలు మార్చినా, సప్తసముద్రాలూ పొంగివిలయం వస్తుందని మరొకజాలం.

దావా?

అడ్వొకేట్లు డబ్బు పేరెత్తనిదీ కేసువట్టరు వాడిని గూడా మెప్పించాల్సి రావచ్చని, నేనే ఒప్పుకోలేదు. బలవంతుడు పైకొనిరాగా వంగినవానికి మేలగును, అని అణిగిపోయినా. అని తడికళ్లు కనపడకుండా యెటో చూసింది.

మరినిందలు, అవమానాలు?

అదే పెనం మీదనించి పొయ్యిలోకి పోవటమంటేడబ్బు కోసం అమ్ముడుపోయాననీ ఒకటేమిటి? పోనిదూ ఆకాశరామన్న ఉత్తరాలు, బెదిరింపులు, పనికల్పించుకుని వచ్చి హేళన చేసే వారు. కొన్నాళ్లు గదిలోంచి బైటికిరానీయలేదు పరీక్షకు చదువుకుంటున్నదని చెప్పేవారు, అదికొంత నిజమేననుకో ఇంటర్ డేకుతూవుండే దాన్ని అధాత్తుగా పేరంటం పిలవటానికివస్తే, పెళ్లికిరమ్మని, దువ్పటికప్పుకుని కనిపించేదాన్ని మలేరియా వచ్చిందనేవారు, పెళ్లికి వెళ్లద్దని సలహా. వాళ్లే లాక్కెళ్లి గేలిచేసి ఆనందించేవారు. ఒకమ్మాయితనకు భయమనితోడురమ్మంటే వెళ్లా.

అభ్యాగ్యుని వెంటేసు కొచ్చావెందుకే బుల్లెమ్మా? తగుదువమ్మా తవ్వా పేరమ్మా అని అదే వెంటబడివచ్చిందా నీకుచెడ్డ పేరు రాదూ? పెళ్లికుదురుతుందీ? ఇటువంటి స్నేహాలేనా చేస్తున్నావు దాన్ని యింటికి పొమ్మని పరిపేయి యిప్పుడే. అని నాకువినపడాలనే బిగ్గరగా అనేవారు. అలా యెంజాయ్ చేశా

జాలికుడు సరేసరి వాళ్ళవూరే రాగూడ దన్నాడు బుద్ధిగా చదువుకుని యల్డైసీలో పని చేస్తూ నాకాళ్ళమీద నేను నిలబడతా ననుకున్నాడట, సిగ్గులేకుండా సంఘవిరుద్ధంగా తల్లినైనా నుట వాళ్ళ వాళ్ళకు చాలా అవమానంట నేనంటూ ఒకతెను వెలిశానని వాళ్ళకు తెలియనే తెలియదట తెల్‌సేట్టు చేయరాదట మొగుడెవరో చెప్పకుండా జీవించగలిగితే ఆజన్మాంత సపోర్ట్ చేస్తాడట డిజోన్ చేయడట జాలికుడు ప్యూడల్ అన్నమాట అమాత్రిలు తీయగాలేవూ మింగటానికీ, మళ్లా సత్యంయుగం రాగానే తానొచ్చి నావద్దేవుంటాడుట చూశావా? వినలేవనే చెప్పవద్దనుకున్నా పద్మినీ గాలిబిగేసింది, నీమొహమంతా చమటతో తడిసింది తుడుచుకో ఇంకావినాలి ఇప్పుడునన్నెటూ పోనివ్వరు నామిదనిఘా వున్నది మళ్లాతప్పచేయకుండా కరో డాగిరి వున్నది. గిరిదాటిలోని కెవ్వరూ నాసొమ్ము తినటానికి లేరు. చాలాతెలివితక్కువ పని చేశానుట పద్మిని విషాదంగా నవ్వింది.

లండన్‌లో అప్పర్‌మిడిల్‌క్లాస్ లోవర్‌మిడిల్‌క్లాస్ అంటూ నాల్గురకాలున్నాయట మనకు వర్ణబేధమున్నట్లే వారికి క్లాస్ భేదం నేనులోవర్‌మిడిల్‌క్లాలో కొస్తానన్నమాట అని మొహం అద్దుకున్నది.

యేమి చేయదలుచుకున్నావు? మన్నుదిన్నపాములే వుండిపోతావా? యేమన్నాచేసుకుందామని వుండదా? తెప్ప రిల్లి పద్మని అడిగింది.

నువ్వు అడిగావు గనక చెప్తున్నా మనమంతా భగవంతుని చేతి ఆటబొమ్మలము. ఆయన తన రాసిన కధ కనుగుణంగా నడిపిస్తాడు దైవనిర్ణయమేమిటో! చదు సబ్జెక్ట్స్ తీసుకుని నేను ప్రైవేట్‌గా బియ్యే పరీక్ష వ్రాయబోతున్నాను అన్నది నిర్లిప్తంగా

యెంతసాత్వికం? చదువూ, జాబ్ కాక సంపాయించాల్సినదింకోటున్నది అని లేచింది పద్మిని.

-(•)-